

రిలే నిరాహార దీక్షకు పెరుగుతున్న మద్దతు

గండీడ్ : మండల కేంద్రంలో గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని వికారాబాద్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షకు రోజు రోజుకు గ్రామాల నుంచి ప్రజల,నాయకుల మద్దతు పెరుగుతుందని,రిలే నిరాహార దీక్ష ఆదివారానికి ఆరోరోజుకు చేరిందని,ప్రభుత్వం సానుకూలంగా స్పందించి,మండలాన్ని వెంటనే వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలన్నారు.లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని జేఏసీ సభ్యులు తెలిపారు.కార్యక్రమానికి భవననిర్మాణ కార్మికశాఖ మండల అధ్యక్షుడు గుండాల చెన్నయ్య,కాంగ్రెస్ యువ నాయకులు హరిబాబు,ఎంపీటీసీ బాలయ్య,భవన నిర్మాణ కార్మికులు తదితరులు మద్దతు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామనికి చెందిన పాలెం నిర్మలమ్మ, ఆలకుంట పార్వతమ్మ(60) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటి ంచిన చించోడ్ అభిమన్యు రెడ్డి ఆలకుంట పార్వతమ్మ(60) అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్క కుటుంబానికి 5 వేల చోప్పున ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్ గౌడ్, బాలానగర్ డైరెక్టర్ మల్లేష్ గౌడ్, రాజాపూర్ మండల్ యువత ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ఉద్దేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహులు గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, మాజీ సర్పంచ్ మనెమ్మ, ఈశ్వరయ్య గౌడ్, తిరుపతయ్య గౌడ్, పాశం నర్సింలు, సంపగి సత్యనారాయణ,యువసేన నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో సర్కారు బడులు..

- చోద్యం చూస్తున్న అధికారులు.
- సమస్యలు రాకుండా చూస్తా..
- ఎంఈఓ బాస్ నాయక్.





నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో సర్కార్ బడులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జగినాలపల్లి, రాచాలపల్లి, గుడిగాని పల్లి, తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు సరైన వసతులు లేక గాలొస్తే గలగల.. వానొస్తే లొడ లొడ అన్న చందంగా ఉన్నాయి. పాఠశాల గదులు నెర్రేలు బారి ఇనుప చువ్వలు తేలడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ఆయా గ్రామాల పాఠశాలలో వర్షం పడిందంటే విద్యార్థులందరినీ ఒకే దగ్గర కూర్చోబెట్టి కాలం వెళ్లదీస్తున్నారు. కొన్నిచోట్ల వర్షం వస్తే ఆ రోజు పాఠశాలకు సెలవు ప్రకటిస్తున్నారు. కనీస వసతులైన మూత్రశాలలు,



మరుగుదొడ్లు, తాగునీటి వసతి సైతం సక్రమంగా లేకపోవడంతో బయటకు వెళ్లి తమ నిత్య కృత్యాలు తీర్చుకోవాల్సిన దుర్భర పరిస్థితి నెలకొందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జకినాలపల్లి గ్రామంలో పాఠశాల గదులు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. పాఠశాల ప్రహరీ గోడ.. వంటగది కూలిపోవడంతో అటునుండి కొంతమంది ఆకతాయిలు సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని. మద్యం సేవించి మద్యం బాటిల్లను పాఠశాల ఆవరణలోనే పడవేస్తున్నారని పాఠశాల ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూత్రశాలలు మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నీటి సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో వాష్ రూమ్‌లో తమ ప్లేట్లను శుభ్రం చేసుకుంటే కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

విద్యార్థులకు సమస్య రాకుండా చూస్తా

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తానని.. బాత్రూములో మంచినీరు తాగుతున్నారనే ఆరోపణలు సరికాదని.. విద్యార్థులు తమ ప్లేట్లను వాష్ రూమ్‌లో శుభ్రం చేసుకున్నారు తప్ప బాత్రూంలో నీరు తాగలేదని.. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ సమకూర్చారని ఈ విషయంపై పాఠశాలను సందర్శించి పూర్తి వివరాలు సేకరించారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం అయ్యేలా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్యలను పరిష్కరిస్తాం

ఎంఈఓ బాసు నాయక్

అంతర్జాతీయ కరాటే పోటీల్లో పతకాలు సాధించాలి

- కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా క్లబ్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య
- అంతర్జాతీయ పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అంతర్జాతీయ కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభా చాటి పతకాలు సాధించాలని క్లబ్ చైర్మన్ లక్ష్మణ్ , వైస్ చైర్మన్ చెన్న వీరయ్య అన్నారు. ముంబాయిలో వచ్చేనెల 1 నుంచి ప్రారంభమయ్యే అంతర్జాతీయ కరాటే పోటీలకు వెళ్తున్న కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులను ఆదివారం మహాత్మ గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో మానసికంగా చురుగ్గా ఉండవచ్చని అన్నారు. గతంలో క్లబ్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. తెలిపారు. క్లబ్ కార్యదర్శి ఎం ఎ.జకీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్ మాట్లాడుతూ కరాటే పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబర్చాలని కోరారు. బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మహమూద్ అలీ సనా మాట్లాడుతూ అంతర్జాతీయ కరాటే పోటీలకు కింగ్ షోటోకాన్ విద్యార్థులు ఎంపికావడం సంతోషంగా ఉందన్నారు. కింగ్ షోటో కాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ ముంబైలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు అండర్-18 పైబడి విభాగంలో మొహమ్మద్ అర్స్ జమీల్ బ్లాక్ బెల్ట్ , ఉజెఫ్ షరీఫ్ బ్రౌన్ బెల్ట్, మొహమ్మద్ అమాన్ ఖాన్ బ్రౌన్ బెల్ట్, సాయి ప్రణీత్ బ్రౌన్ బెల్ట్, మొహమ్మద్ సాబేర్ పాషా బ్రౌన్ బెల్ట్, మొహమ్మద్ బాలే షరీఫ్ బ్లూ బెల్ట్, మొహమ్మద్ ఫర్హాన్ అలీ బ్లూ బెల్ట్, సూఫియాన్ అలీ బ్లూ బెల్ట్,మొహమ్మద్ అవెజ్ గ్రీన్ బెల్ట్, అమాన్ అలీ గ్రీన్ బెల్ట్, తౌహీద్ అహ్మద్ ఆరంజ్ బెల్ట్, మారియా బేగం బ్లూ బెల్ట్ విభాగాల్లో పోటీ పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ ఎక్కడ ?

- విద్యుత్ అంతరాయంతో మహిళల ఇక్కట్లు.
- సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్న అధికారులు.

నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గృహ వినియోగదారులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని సభలో సమావేశాలలో ప్రజాప్రతినిధులు వెల్లడిస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ పెద్ద రేవల్లి .మోతీగనాపూర్. ఉడిత్యాల .హేమాజీపూర్ 33/11 కేవీ సబ్ స్టేషన్లు ఉన్నాయి బాలానగర్ మండలంలో 132/11 ఉన్నప్పటికీ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నారు.ఈ సబ్ స్టేషన్ నుండి షాద్నగర్ జడ్చర్ల పలు ప్రాంతాలకు సరఫరా అవుతుంది విద్యుత్ బాలానగర్ మండల పరిధిలోని పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు. వంటావార్పు చేసుకున్న సమయంలో విద్యుత్ కోత విధించడంతో గృహనీలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నిరంతరముగా 24 విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్తున్నారు కానీ ఇదేమిటని ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం వేళలో వంట చేసే సమయంలో విద్యుత్ కోత విధించడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మహిళామణులు వ్యాపారవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.



దళిత ఉపసర్పంచ్ పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దళిత ఉప సర్పంచ్ ఉషనప్ప పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కేవీపీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా చేశారు.. ఈ ధర్నా నిర్దేశించి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ దామరగిద్ద మండలం పిడంపల్లి గ్రామ ఉపసర్పంచ్ ను పాత కేసులో మాట్లాడటానికి మన్యంకొండ స్టేజి దగ్గరికి పిలిపించి సామూహికంగా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేశారు. అడ్డుకో పోయినా దొబ్బల మహేష్ పెంటప్ప బాలప్పలపై కూడా దాడి చేశారు. దాడి చేసిన వారు కంచరి హనుమంతు కంచరి శేఖర్ శివ ఆంజనేయులు లోకేష్ బాబాయిలతోపాటు 15 మంది కలిసి ఉషనప్ప పై దాడి చేసి తల పగలగొట్టారు, గొంతు నులిమి నారు, చేతులు విరిచారు, చిత్రహింసలకు గురి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో దళితులపై దాడులు



పెరుగుతున్నాయి నిందితులను జైలుకు పంపలేదు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు దళిత ఉపసర్పంచ్ ఉషనప్పా కు న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ ధర్నాలో పీడం పల్లి గ్రామ సర్పంచ్ వీరేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు ఆది విష్ణు నాయకులు దుబ్బలి మహేష్ బుగ్గప్ప నర్సింలు వెంకటప్ప బీశప్ప తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు ఉద్యోగ ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు కార్మిక సంఘాలు ఉద్యోగ ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఆదివారం రోజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు దీనికి జిల్లా అధ్యక్షురాలు సరోజ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి పుష్పలత 14 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కొన సాగుతున్న సమ్మె గురించి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ వైఖరి విడనాడాలని డిమాండ్లు పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,టీపీఎస్కే జిల్లా కన్వీనర్ వి కురుమూర్తి ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు ,వరదగాలన్న ,మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విజయవర్ధన్ రాజు, కేవీపీఎస్ జిల్లా



ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు కేశవులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ లు హాజరై ప్రసంగిస్తూ అంగన్వాడి సమ్మె న్యాయ సమ్మతంగా జరుగుతున్న సమ్మె అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చిగా మోసం చేసిందని .సమ్మె డిమాండ్లు ఒప్పుకొని పరిష్కరించనందుకే సమ్మె జరుగుతుందని. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనిస వేతనాలు 26,000 ఇవ్వాలని, టీచర్కు 10 లక్షలు, హెల్పర్ కు 5లక్షలు, గ్రాటిట్యూ చెల్లించాలని చివరి నెలలో సగం జీతం పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. లేనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను శంకరగిరి మాన్యాలు పట్టించాలని, అంగన్వాడీలకు బోధించారు. అంగన్వాడీల సమ్మెకు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ,రైతు విద్యార్థి ,యువజన మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని వారు తెలిపారు.అంగన్వాడీ యూనియన్ నాయకులు గౌస్య బేగం ,పద్మ ,రాజ్యలక్ష్మి భాగ్య విజయలక్ష్మి కవిత ,పద్మ ,ఈదమ్మ మీనా కుమారి, జ్యోతి, విజయ, రుక్మమ్మ, వరలక్ష్మి ,లక్ష్మి, సత్యమ్మ తదితరులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు

షరతులు లేని రాజకీయాలే నాకిష్టం

- బాధ్యతతో పని చేస్తే పదవులు ప్రజలే ఇస్తారు
- నాన్న కిష్టారెడ్డి రాజకీయాలే నాకు స్ఫూర్తి
- కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ ఎడ్మ సత్యం

నవ తెలంగాణ - మాహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతినిధి / కల్వకుర్తి టౌన్

షరతులు విధించి లక్ష్యాలు సాధించుకోవడం అంటే నాకు ఇష్టం లేదు. పారదర్శకంగా ఉండి నిష్కల్మష రాజకీయాలు చేసిన మా నాన్న మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సేవా నిరతిని ఆదర్శంగా తీసుకొని కల్వకుర్తి ప్రజలకు సేవలు అందిస్తున్నాను. ప్రజలకు డబ్బులు ఆశించకుండా సేవ చేస్తే ప్రజలే మనకు పదవులను అందిస్తారు. మా నాన్న రాజకీయాలను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ సిద్ధాంతమే లక్ష్యంగా భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా కొనసాగుతానని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ ఎడ్మ సత్యం నవ తెలంగాణ బృందంతో అన్నారు. నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన తన రాజకీయ అనుభవాలను వివరించారు. ఆయన మాటల్లోనే మా నాన్న కిష్టారెడ్డి మరణాంతరం కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అనే ఫౌండేషన్ను ఏర్పాటు చేసి నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తూ చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులకోసం 10, 5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాను. కల్వకుర్తిలోని ప్రతి కాలనీకి సీసీ రోడ్లు భూగర్భ డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాను. తెలంగాణ రాష్ట్రం కంటే ముందే మా నాన్న కల్వకుర్తి ఎత్తి పోతల పథకం ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చు అన్న ధీమాతో జల పోరాటాన్ని ప్రారంభించారు. ఈ పోరాటానికి అప్పట్లో



పార్టీలకతీతంగా మద్దతు తెలియజేయడం విశేషం. 10 వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి అనంతరం ఇంటర్ ఎంసీఏ ఎల్ఎల్బీ, పీజీ వంటి ఉన్నత చదువులు చదివాను. మా నాన్నకు నేను రాజకీయాలకు రావడం ఇష్టం లేకపోయినప్పటికీ ఈ ప్రాంత పరిస్థితులను చూసిన తర్వాత తెలంగాణ ఉద్యమ సమయంలో మొదట టీఆర్ఎస్ వైపు ఆకర్షితుడనయ్యాను. ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల్లో చెప్పాలంటే పిడికెడు ఉద్యమకారులలో నేనొకడిని. కరీంనగర్ లో మొదటి తెలంగాణ ఉద్యమ సభ జరగగా రెండో మహాసభను కల్వకుర్తిలో అత్యంత వైభవంగా నిర్వహించాను. . అప్పట్లోనే ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ తరఫున కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు సైతం నిర్వహించాను. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో స్థానిక అభ్యర్థులకు పార్టీ తరఫున బీఫామ్ ఇచ్చిన విషయం మర్చిపోలేనిది అన్నారు. మా నాన్న కాంగ్రెస్ పార్టీలో ఉండగా నేను టిఆర్ఎస్ లో పనిచేయడం కొంత ఇబ్బందిగా ఉండి నేను వెనక్కి తగ్గాను. సర్పంచిగా ఓడిన ఎంపిటిసిగా గెలిచి అనేక సమస్యలకు పరిష్కారం చూపాను. కల్వకుర్తి నుండి జైపాల్ యాదవ్‌కు ఖరారైన అభ్యర్థిత్వంను స్వాగతిస్తూ ఆయన గెలుపు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తాం. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జైపాల్ యాదవ్ గెలవడం చారిత్రక అవసరమని నేను భావిస్తున్నా. షరతులతో కూడిన రాజకీయాలు అంటే నేను ఇష్టపడను.. మనము కోరితే వచ్చేవి పదవులు కాదు ప్రజలే ఇష్టపడి నాయకులకు పదవులను అప్పగించాలి. అప్పుడే ఆ పదవులకు వన్నె వస్తుంది. మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన తర్వాత విద్యుత్తు సమస్యలు తీర్చుకుంటూ మిషన్ భగీరథ విభాగానికే సుమారు 50 కోట్లు ఖర్చు చేసి సాగునీరు అందించాం. మరో 50 కోట్లతో కల్వకుర్తి సుందరీకరణ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేశాం. గతంలో మాదిరిగానే మునుముందు నాకు పట్టణ ప్రజలు నియోజకవర్గ ఓటర్ మహాశయులు సహకరించి మా నాన్న అడుగుజాడల్లో నన్ను విజయపతాన నడిపించాలని మనసారా కోరుకుంటున్నా

నేటి నుంచి ఆశా వర్కర్ల సమ్మె : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆశ వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలని సోమవారం నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఆశా యూనియన్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నుంచి ఆశ వర్కర్లు సమ్మెలోకి వెళ్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తులు చేసినా, రాయబారాలు జరిపిన డిమాండ్లు పరిష్కరించకపోవడం వల్ల విధి లేని పరిస్థితుల్లో సమ్మెలోకి ఆశ వర్కర్లు వెళ్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మిగులు బడ్జెట్ అని, ధనిక రాష్ట్రమని, బంగారు రాష్ట్రమని గొప్పలు చెప్పడం తప్ప .ఆచరణలో ఆశా వర్కర్లకు నిరాశ చూపిందన్నారు. పక్క రాష్ట్రంలో పదివేలు ఫిక్స్ వేతనం ఇస్తూ అన్ని రకాల బెనిఫిట్స్ కల్పిస్తున్నారని తెలిపారు. ఫిక్స్ వేతనాలు రూ. 26 వేలు నిర్ణయించి, గ్రాటిటీ, పెన్షన్ పండగల అలవెన్సులు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమ్మెను జయప్రదం చేయాలని ఆశ వర్కర్లకు పిలుపునిచ్చారు .

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని లోని పెద్దాయిపల్లీ గ్రామపంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య మాజీ వార్డు సభ్యులు వెంకటరెడ్డి నవీన్ వారి అనుచరులతో ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో 100 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పెద్దయ్య పల్లి గ్రామపంచాయతీకి చెందిన మహిళలతోపాటు యువకులు అందరూ ఏకగ్రీవంగా రాబోయే ఎలక్షన్ లో లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ . మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు . వైస్ యం పి పి వెంకటాచారి . ఎంపీటీసీ భర్త నాగేంద్ర, గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ నాగిరెడ్డి,ఆ గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు..

ఉత్సాహంగా జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్ షిప్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు మాట్లాడుతూ వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండోకు మంచి ప్రాధాన్యత ఉందన్నారు. జిల్లా తైక్వాండో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని కోరారు. జిల్లాలో తైక్వాండో క్రీడ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో దాదాపు 85 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. సబ్ జూనియర్, క్యాడెట్ విభాగాల్లో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు వచ్చేనెల జగిత్యాలలో ఈనెల 30, వచ్చేనెల 1, 2 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం తైక్వాండో పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.సాయిలు, కోశాధికారి ప్రవీణ్ కుమార్, కోచ్ లు శంకర్, రాజు, వెంకటేశ్, రాజేష్,లయ,వీణ,కీర్తి,అనిల్‌కుమార్, కార్తీక్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ మహమ్మదాబాద్

గ్రామ ప్రజలు భక్తి మార్గంలో నడవాలని సర్పంచ్ పెరికిటి వెంకటరామ్ రెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ లు అన్నారు. మండల పరిధిలోని ఆదివారం గాదిర్యాల్ గ్రామంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని తెలిపారు. గ్రామంలో సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో పాటు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి,లక్ష్మి కాంత్ రెడ్డి,శీలం హన్మయ్య, కేహెచ్ వెంకటయ్య, చౌదరి నారాయణ, దేవనొల్ల కృష్ణయ్య, ముచ్చర్ల సురేష్,ఈడిగి అంజిలయ్య,గుండాల అనంతయ్య, పిట్టల కృష్ణయ్య, ఈడిగి శ్రీనివాస్,కోట్ల వెంకటయ్య, కే.హెచ్ తిరుపతయ్య, తిరుమలి శ్రీనివాసులు,కురువ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

27న ఉద్యోగమేళ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 27న కేటీఆర్ నందుగల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉమెన్ నందు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగమేల నిర్వహించనున్నట్లు ప్రైవేట్ లిమిటెడ్, క్రెడిట్ అసిస్టెంట్ ,బ్రాంచ్ మేనేజర్, జాగృతి పబ్లికేషన్స్ సాక్షి పేపర్, హెచ్ 1 హెచ్ ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, కస్టమర్ కేర్ సర్వీస్, మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డి ఎం ఎల్ టీ , ఏఎన్ఎం జిఎన్ఎమ్ రెండు సంవత్సరాల అనుభవం ఉండాలి, కంపెనీలలో సేల్స్ ప్రమోటర్స్ సేల్స్ రిప్రజెంటీవ్ లు గా పనిచేయుటకు ఉద్యోగమేలకు 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వారు అర్హులని పదవ తరగతి ఇంటర్ ఆపై చదివినటువంటి వారికి 200 ఉద్యోగాలకు మేల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ అధికారి తెలిపారు ఈ మేళాకు హాజరయ్యేవారు లేక సర్టిఫికెట్లు ఆధార్ కార్డు బయోడేటా తో రావాలని ఎన్నికైనటువంటి వారికి 14,000 నుండి 20వేల వరకు పారితోషకం ఇవ్వబడుతుందని తెలిపారు మరిన్ని వివరాల కొరకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బంది ని సంప్రదించాలని ఫోన్ నెంబర్ 99485 68830, 9550 205227, 9912605508కు సంప్రదించాలని తెలిపారు.

నవతెలంగాణ
2
వనపర్తి
సోమవారం సెప్టెంబర్ 25, 2023 www.navatelangana.com

నేడు ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ- ఆత్మకూరు

అమర చింత పట్టణానికి నేడు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వస్తున్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, చేనేత క్లస్టర్ చైర్మన్ పి సత్యన్న,ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..పట్టణంలో సోమవారం ఉదయం 10 గంటలకు చేనేత సంఘ భవనం నందు రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత క్లస్టర్ ద్వారా అందజేస్తున్న చేనేత మగ్గాలు 14 మగ్గాలను ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందు వస్తున్నట్లు వారు పేర్కొన్నారు ..కావున మండల పట్టణ ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

బీడీ కార్మికుల జీవన భృతి పెంచాలి



నవ తెలంగాణ- ఆత్మకూరు.

అమర చింత పట్టణంలో మార్క్ భవనం నందు ఆదివారం ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామెల్, కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. బీడీ కార్మికుల జీవన భృతి పెన్షన్ పెంచాలని పిఎఫ్ తో సంబంధం లేకుండా బీడీ కార్మికులకు జీవన ప్రతి పెన్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో చాలామంది బీడీ కార్మికులు జీవన బృతికి నోచుకోవడం లేదని చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు అన్నారు. ప్రస్తుతం బీడీ కార్మికులు 2016 నుండి 4016 రూపాయలకు జీవన బృతి పెంచాలని మరియు కొత్తగా పిఎఫ్ తీసుకున్న వారికి జీవన ప్రతి మంజూరు చేయాలని ,బీడీ కార్మికులకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు సహాయం అందించాలని ఈ డిమాండ్లు పరిష్కారం కొరకు అక్టోబర్ 3 నుండి 6వరకు అన్ని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కావున ఈ ధర్నా కార్యక్రమంలో బీడీ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి సి రాజు, బి భక్తరాజు ,వరప్రసాద్ ,సామ్సన్ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాహాయం



నవ తెలంగాణ -రేవల్లి

మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన దొడ్డి బక్కన్న శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చిన్నారెడ్డి నాగపూర్ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో మృతుని కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సహాయం చేశారని, వేణుగోపాల్, కేశవులు, మధుకర్ రెడ్డి, దొడ్డి మల్లయ్య, గ్రామ యూత్ ప్రెసిడెంట్ కార్తీక్ రెడ్డి కలసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన చిన్నారెడ్డి గారికి కృతజ్ఞతలు కుటుంబీకులు తెలిపారు.

26న ఆర్టీసీ కార్మికులు చలో హైదరాబాద్



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోన డిపో ముందు తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల సందర్భంగా విధివిధానాలు తయారు కు ముందే 2017,2021 వేతన సవరణ తదితర సమస్యలను పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న తలపెట్టిన చలో ఇందిరాపార్క్ మహాధర్నా కు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలనీ వ నపర్తి డిపో జేఏసీ కన్వీనర్లు ఏ కృష్ణయ్య బి కే విశ్వనాథ్ ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు డిపో నందు మహా ధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు 10 సంవత్సరాల నుండి వేతనాలు పెరగలేదని 2017,2021 వేతన ఒప్పందం జరగక పోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సమానంగా వేతనాలు ఉండవని. కావున 2017. 2021. ఈ రెండు పీఆర్సీల ను అమలు చేయాలని ప్రభుత్వం ఈ వేతన సవరణ పట్ల ప్రభుత్వం కచ్చితమయిన హామీ ఇవ్వాలని .2013 వేతన ఒప్పందం బకాయిలు ఇవ్వాలని, సీసీఎస్ కు యాజ మాన్యం చెల్లించాల్సిన 1078 కోట్లు చెల్లించి సీసీఎస్ ను బతికించాలని,170 నెలల డిఏ ఏరియల్స్ చెల్లించాలని, పిఎఫ్ ఎస్సార్ బీఎస్ ఎస్ బి టి ట్రస్టులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ కోరారు.కార్మికులకు పెన్షన్, మెరుగైన వైద్య సదుపాయం వుండేలా ప్రభుత్వం విధివిధానాలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ నాయకులు జె .వి. స్వామి. రవి. బికృష్ణయ్య కె .కుర్మయ్య ఏజీ కృష్ణ మహిళా కండక్టర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకటమ్మ కుటుంబానికి తుడిమేగారెడ్డి ఆర్థిక సాయం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని పాము రెడ్డి పల్లి గ్రామంలో కావలి వెంకటమ్మ మరణించిన వార్త తెలుసుకున్న తోడు మేఘారెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తక్షణ ఆర్థిక సహాయం ఐదు వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిరా లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కన్న ,రవిచంద్రరావు, మధిర, శ్రీశైలం, రమేష్ గౌడ్ ,కోంకలి నరేష్ , షౌకత్, వెంకటయ్య, బాలయ్య శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

నవ తెలంగాణ ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని నేతాజీ నగర్ నందు ఆదివారం నేతాజీ జనసేన మాత్రమే ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు, తరుణ్ ,రవి, రాజేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రవాణాకు తప్పని తిప్పలు..,



నవతెలంగాణ- ఆత్మకూరు.

ఆత్మకూరు పట్టణంలో రవాణా కు అవస్థలు తప్పడం లేదని వాహనదారులు, పాదాచారు లు పేర్కొన్నారు. పట్టణం లోని గాంధీ చౌక్ నుండి అమర చింత పోయేదారిలో పోస్ట్ ఆఫీస్ నుండి మటన్ మార్కెట్ వరకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఒకవైపు డివైడర్ మరో వైపు ఆటోలు ఉండడంతో రోడ్డుపై పెద్ద వాహనం వచ్చిందంటే రవాణా కు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొంటున్నారు. కావున సంబంధిత అధికారులు చొరువ తీసుకోగలరని కోరుచున్నారు.

మంత్రి ని అడ్డుకున్న అంగన్వాడీలు

- స్పష్టమైన హామీ ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని అంగన్వాడీలు మంత్రి కార్యాయిని అడ్డగించారు మా సమస్యలను పరిష్కరించాలని మంత్రిని అంగన్వాడీలు కోరారు దీనికిగాను మంత్రి మీ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మీ సమస్య పరిష్కారం అయదుకు కృషి చేస్తానని అన్నారు .దీనికిగాను అంగన్వాడీలు స్పష్టమైనటువంటి హామీ ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదని అంగన్వాడీలు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రిటైరట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు ఈనెల 18న తెలంగాణ ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించిన రెండు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ను లక్ష రూపాయలకు తగ్గించారని మంత్రికి తెలిపారు మంత్రి హోదాలో ఉండి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కార్మికులపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద నారాయణమ్మ కోశాధికారి రాధా జిల్లా ఉపాధ్యక్షులు కవిత భాగ్యలక్ష్మి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ సూర్యవంశం రాము జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు నాయకులు జ్యోతి సుమతి రాధా రమాదేవి అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు

సర్వీస్ క్రమబద్ధీకరణ పై అడిషనల్ కలెక్టర్ విచారణ

నవతెలంగాణ - వీపనగండ్ల,

మండల పరిధిలోని సంపత్ రావు పల్లి, సంగినేనిపల్లి, వల్లభాపురం తండా, నాగర్ల బండ తండా, వీపనగండ్ల, రంగ వరం ,గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ సర్వీస్ పై జిల్లా అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావు విచారణ చేశారు. ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చేసిన పనులు , విధులు ఎలా నిర్వహించారు, గ్రామాల అభివృద్ధికి ఎలా కృషి చేశారు అనేక వివరాలను అడిగి తెలుసుకుని లోకల్ బాడీ రికార్డులను పరిశీలన చేశారు. ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ కోసం విచారణ చేయడం జరిగిందని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పని విధానం ఎలా ఉందొ అని విచారణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, ఎంపీ ఓ బద్రీనాథ్ నాయక్, ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజబాబు, శ్యాంసుందర్, శ్రీకాంత్ ,నరేష్, బాల శేషు, ఆ గ్రామాల సర్పంచులు, రామేశ్వరరావు, మౌలాలి , అంజయ్య నాయక్, రాణీ రాంచందర్, నరసింహారెడ్డి, జయసుధ యాదవ్ స్వామి తదితరులు పాల్గొన్నారు



పురపాలక అభివృద్ధికి పెద్దపీట

- సంతలో మౌలిక సదుపాయాల కోసం ఐదు కోట్ల నిధులు మంజూరు
- మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. ఆదివారం పురపాలక కార్యాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా పెబ్బేరు పురపాలక కేంద్రాన్ని ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన శనివారం జరిగే సంత లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ఐదు కోట్ల నిధులు మంజూరు చేసిందని ఆమె అన్నారు. గతంలో సంతకు స్థలం శాశ్వతంగా లేకపోవడంతో అభివృద్ధి పనులకు నోచుకోలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతకు 16 ఎకరాల స్థలాన్ని శాశ్వతంగా కేటాయించేందుకు కృషి చేశారని, ఇటీవల అట్టి స్థలంలో నిర్వహించిన సభలో మంత్రి నిరంజన్ రెడ్డి ప్రకటించిన హామీ మేరకు ఐదు కోట్ల నిధులను టఫ్ ఐ డి సి కింద మంజూరు చేశారన్నారు. ఇప్పటికే పురపాలక కేంద్రంలో దాదాపు 20 కోట్లతో రోడ్ల విస్తరణ పనులతో పాటు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, క్రీడా ప్రాంగణం ఒంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. భవిష్యత్తులో పురపాలక అభివృద్ధి కోసం చేపట్టే పనులను ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తామని ఆమె అన్నారు. వనపర్తి జిల్లాలో వనపర్తి తరహా పెబ్బేరు అభివృద్ధి చెందేందుకు మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తున్నామని ఆమె అన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన పురపాలక కేంద్రాల సరసన పెబ్బేరును ఉండేలా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. అందుకు ప్రభుత్వ సహకారంతోపాటు ప్రజల సహకారం కూడా తాము తీసుకుంటున్నామన్నారు. అయిదు కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, ఐటీ మంత్రి కేటీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి పాలకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ కర్ర స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, గోపి బాబు, పార్వతీ మహేందర్ గౌడ్, మేకల సుమతి ఎల్లయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ- పెబ్బేరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేర్ పురపాలక సంఘంలో 12వ వార్డులో స్వచత హీ సేవ కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ ఆదివారం ప్రోగ్రామ్ ని నిర్వహించారు. కార్యక్రమములో చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్ మాట్లాడుతు మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను రోడ్ల మీద, కాలని లలో వేయకుండ మున్సిపాలిటీ బండిలో మాత్రమే వేయాలని కాలని వాసులకి వివరించారు. అక్కడ ఉన్నా చెత్త ను శుభ్రం చేయించి ముగ్గులు వేయించారు. ఈ ప్రోగ్రామ్ లో వైస్ చైర్మన్ కర్రె స్వామి, మేనేజర్ గణేష్ బాబు, నాయకులు మేకల ఎల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, మెప్మా, మున్సిపల్ స్టాఫ్, వార్డ్ ఆఫీసర్స్, పాల్గొన్నారు.



ఉపాధ్యాయ జీవితం ఉన్నతమైనది

- 15 కోట్లతో పెండింగ్ పనులకు శ్రీకారం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ వనపర్తి రూరల్

ఉపాధ్యాయ జీవితం ఉన్నతమైనదని రేపటి సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి నియోజక వర్గంలోని మున్సిపల్ వార్డులలో పర్యటించి రూ. 15 కోట్ల వ్యయంతో 44 అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన లు చేశారు అనంతరం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే రేపటి పౌరులు తయారవుతున్నారని, మానవ పరిణామ క్రమాన్ని పాట, కవితలో చెప్పే వారే నిజమైన మేధావులు అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులకు ఆసక్తికర ప్రశ్నలు సంధించారు ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరు లు ఎందరో అంటే ఏమిటి,విశ్వం ఆది ఎక్కడ , అంతం ఎక్కడ ,ఎక్కడి దాక విస్తరిస్తుంది , అన్నది ఊహకు అందనిదని అన్నారు. అన్నార్తులు అనాధలుండని ఆ నవయుగమదెంత దూరం అని అంతరాలు లేని సమాజం కోసం దాశరధి ఆశావాహ దృక్పథంతో రాశారని పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఎంతో అని పసిపాపల అమాయకత్వం, వారి మంచి మనసు చూసే భవితవ్యాన్ని కవి ఊహించి రాశారని ఆయన అన్నారు అటువంటి సమాజాన్ని తయారు చేసే అద్భుతమైన అవకాశం ఉపాధ్యాయుల చేతులలో ఉంటుందన్నారు. అంతకుముందు వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.15 కోట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధులతో పెండింగ్ పనులకు శ్రీకారం చుట్టి ప్రారంభోత్సవం చేశారు. 44 సీసీ రహదారులు, డ్రైనేజీ పనుల నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు ప్రైవేట్ లలిత పబ్లిక్ హై స్కూల్ పనిచేస్తున్న ప్రైమరీ గణితం బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయురాలు గంధం దుర్గ కు మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు రాకున్నా నిరాశ చెందకుండా ప్రతి ఒక్కరూ తమకున్నటువంటి ప్రతిభను గుర్తించుకొని వివిధ రంగాలలో రాణిస్తున్నారని ఆ విధంగానే రాణించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ చైర్మన్ శంకర్ గౌడ్ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సభ్యులు రామకృష్ణారెడ్డి, రాములు యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.



'కుంపు కరాటే ఆరోగ్యానికి అవసరం'



నవతెలంగాణ- పెబ్బేరు

కుంపు కరాటే ఆరోగ్యానికి ఎంతో అవసరమని టైగర్స్ కుంపు కరాటే అకాడమీ డైరెక్టర్ మాస్టర్ విజయ్ పేర్కొన్నారు. ఆదివారం పెబ్బేరు మండలం శాఖపూర్ ప్రగతి విద్యాలయం లో కుంగ్ ఫు కరాటే బెల్ట్ పరీక్షలు నిర్వహించారు. , వంద మంది విద్యార్థిని విద్యార్థులు టెస్టులో పాల్గొని కుంగ్ ఫు కరాటే విన్యాసాలు ప్రదర్శించి బెల్ట్ లు సాధించడం జరిగిందని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుంపు కరాటే ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు విద్యార్థినీ విద్యార్థుల దశ నుండి కుంపు కరాటేలను నేర్పినట్లైతే భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులపై జరగబోయే దాడులను ఇబ్బందులను ఎదుర్కునే అవకాశం ఉంటుందని వివరించారు. టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ ఫౌండర్ మాస్టర్ బి. విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. బ్రౌన్ బెల్ట్, పర్పుల్, బ్లూ బెల్ట్, గ్రీన్ బెల్ట్, ఆరంజ్ బెల్ట్, ఎల్లో బెల్ట్ తదితర విభాగాలలో స్పారింగ్ కటాస్ జిమ్నాస్టిక్,జూడో తదితర విభాగాలలో ప్రతిభను కనబరిచి విద్యార్థిని విద్యార్థులు బెల్ట్ లు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ భీమ్ సాగర్ ప్రిన్సిపల్ రీజోజి ,భీమేష్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

25న విద్యార్థులకు ఆట పోటీలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 25న మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు సెకండ్ డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి 10 బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని పెర్కొన్నారు. ఈ ఆటల ప్రారంభోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తదితర అధికారులు పాల్గొంటారని రీజినల్ కోఆర్డినేటర్ తెలిపారు. ఈ క్రీడలు 27వ తేదీ వరకు జరుగుతాయన్నారు.

నిధుల మళ్లింపు సరికాదు.

- మండల అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి.



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో చేపడుతున్న పనులను నిధుల మళ్లింపు సరికాదని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ దగ్గర శనివారం సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామంలో టీఎస్ జెన్ కో నుండి మంజూరు అయిన నిధులను రోడ్లు భవనాల శాఖకు మళ్లించి రోడ్డు వేయడం సరికాదని ఆయన పేర్కొన్నాడు. రోడ్డు కు సంబంధించి 2015 బి16 లో నందిమల్ల డ్యాం నుండి ఆత్మకూరు వరకు మూడు కోట్లు మంజూరు అయ్యాయని అయితే ఆ డబ్బులు ఎక్కడ పోయాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు జెన్ కో వారు గ్రామంలో అంతర్గత రహదారులు, కరెంటు స్తంభాల నిధులు నిమిత్తం 72 లక్షల రూపాయలను మంజూరు చేస్తే అట్టి డబ్బులతో సిసి రోడ్ వేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులందజేత



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం అందజేశారు.మదనాపురం మండల కేంద్రానికి చెందిన రోజాకి 13, 000మహ్మద్ సుల్తాన్ కి 60,000 అజ్జకొలు గ్రామ ఎల్లమ్మకు 18, 000తిర్మలాయపల్లె నాగేంద్రమ్మకు 12,000 రూపాయల చెక్కులను మండల ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో భూత్పూర్ మండలంలోని అన్నసాగర్ గ్రామంలో అందించారు. కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ, జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,మాజీ అధ్యక్షులు వడ్డే రాములు,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,సర్పంచ్ రామ్ నారాయణ, డైరెక్టర్ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ సమన్వయంతో నిర్వహించిన స్వచ్ఛంద రక్తహీన శిబిరము విజయవంతమైందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ తెలిపారు స్వచ్ఛందంగా నిర్వహించి నటువంటి ఈ రక్తదాన శిబిరానికి యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి వంగూరు ప్రమోద్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరామ్ యువజన సంఘం అధ్యక్షులు గొర్రెల రాఘవేంద్ర బృందం, రక్త నిధి కేంద్ర కార్యకర్త లక్ష్మీపతి, సాంకేతిక నిపుణులు ఆర్ శ్రీనివాసులు, నర్సులు జయలక్ష్మి ,లతా ,రమేష్ ,ఇష్టే కార్ ,అలీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం

పెబ్బేర్ : రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని టిఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ గణేష్ ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీరామ్ యూత్ అధ్యక్షులు గోనెల.రాఘవేంద్ర వారి టీం అధ్వర్యంలో వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ వారి సమన్వయముతో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు.జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్, శ్రీరామ్ యూత్ అధ్యక్షులు గోనెల.రాఘవేంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల.కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సెలర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు దిలీప్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, శ్రీరామ్ యూత్ అధ్యక్షులు గోనెల రాఘవేంద్ర వారి బృందం కాంగ్రెస్ బిజెపి నాయకులు, రక్తనిధి కేంద్ర కార్యకర్త శ్రీ లక్ష్మీపతి, సాంకేతిక నిపుణులు ఆర్.శ్రీనివాసులు ,సిబ్బంది నర్సులు, ఎం.లక్ష్మి, జె.లక్ష్మి, రేష్, పాల్గొన్నారు.

పరిపూర్ణంకు ప్రజాసంఘాల నాయకుల పరామార్శ



తెలకపల్లి : బస్సు ప్రమాదంలో గాయపడిన నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఏ.పరిపూ ర్ణాన్ని ఆదివారం తెలకపల్లి మండల ప్రజాసంఘాల నాయకులు మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలోని స్టాపర్ స్వగృహానికి చేరుకొని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించిన విషయాలను తెలుసుకు ని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు మందుల ప్రభాకర్, గోపాసు లక్ష్మణ్, ఏం.విజయ్ గౌడ్, డి.చంద్రకళ, మాకం రామచంద్రయ్యలు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులలో కనిపించని జోష్

- అధికార పార్టీ కార్యక్రమాలకి పరిమితమైన ఎమ్మెల్యేలు
- రోజురోజుకు తగ్గుతున్న పార్టీ గ్రాఫ్

నవతెలంగాణ-కల్వకుర్తి

సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి దాదాపు నెలరోజులు దాటినప్పటికీ పార్టీ అభ్యర్థులలో మాత్రం జోష్ ఏమాత్రం కనిపించడం లేదు. జిల్లాకు చెందిన మొత్తం 14మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీఎం కేసీఆర్ మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. అయితేకెసిఆర్ ప్రకటన వెనుక ఏదైనా మర్మం దాగి ఉందా అనే విషయం అర్థం కాక కొంతమంది నాయకులు అయోమయంలో పడ్డారు. పార్టీ బీఫామ్ ఇచ్చేనాటికి ఎవరి సీటు ఉంటుందో.. ఎవరి సీటు ఊడుతుందో అనే భయం సైతం సిట్టింగ్ ఎమ్మెల్యేలలో నెలకొన్నట్లు ప్రచారం సాగుతుంది. ఇప్పుడు ప్రకటించిన 105 మంది అభ్యర్థులను దాదాపు 40మంది అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఈ ఆందోళన మొదలైనట్లు తెలుస్తుంది. సీటు వచ్చిందన్న సంతోషం కొంతమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలలో ఏమాత్రం కనిపించడంలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు తప్ప మిగతావారు కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమిత మయ్యారన్న విమర్శలు ఉన్నాయి. వనపర్తి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సైతం ప్రతిరోజు నియోజకవర్గంలో పర్యటిస్తూ వివిధ పార్టీల నాయకులను అధికార పార్టీలో చేర్చుకుంటున్నారు. వారితో పాటు మరికొంత మంది ఎమ్మెల్యేలు మరోసారి గెలిచేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. అభ్యర్థులను ప్రకటించిన నాటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందన్న సర్వే రిపోర్ట్‌లు వెలువడు తున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెలకొని ఉన్నందున వారికి టికెట్లు ఇవ్వడం వల్ల పార్టీ పట్ల వ్యతిరేకత మొదలైనట్లు ప్రచారం సాగుతుంది. పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో సగం సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గెలిపిస్తాయనే ధీమాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలుస్తుంది.

నిధులున్న నిర్వహణ సున్నా..?

- అధికారుల నిర్లక్ష్యమే పకృతి వనానికి శాపం
- పూర్తిస్థాయిలో నిర్మాణానికి నోచుకోని వైకుంఠధామం
- తడిసి ముద్దయిన సిమెంట్ బస్తాలు
- గ్రామల్లో లోపించిన పారిశుధ్యం





నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం పరిధిలో 27 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి ప్రజల అవసరాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామానికి లక్షలలో నిధులు మంజూరు చేసింది. మండల పరిషత్ అధికార యంత్రాంగం పర్యవేక్షణ కరువై పల్లె అభివృద్ధి పనులలో నాణ్యత లోపించింది. ఏం మాత్రం బాధ్యతలు నిర్వహించకుండా ప్రజల సొమ్మును వృధా చేయడంతో కొన్ని గ్రామాలలో మరుగున పడిందని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు మండిపడుతున్నారు. రూ.12లక్షల నిధులతో మంజూరైన వైకుంఠధామం పూర్తిస్థాయిలో నిర్మాణానికి నోచుకోలేదు. నాణ్యత లోపించి గాలివానలకు పైకప్పు రేకులు కొట్టుకుపోయాయి. గోడలు కూలి, నీళ్ల, కరెంటు లేక అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. వైకుంఠధామ నిర్మాణానికి తెచ్చిన 20 బస్తాల సిమెంట్ తడిసి గడ్డకట్టి నష్టం వాటిల్లిందని చెప్పవచ్చు. బాధ్యతలు నిర్వహించవలసిన అధికారులు, పాలకులు బాధ్యత మరిచినట్లు తెలుస్తోంది. పల్లెల్లో ప్రకృతి వనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో గ్రామంలో భూమిని కేటాయించి మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాలని హరితహారంలో భాగంగా లక్షలు కేటాయించిన ఏమాత్రం చెట్ల ఎదుగుదలపై దృష్టి సరించకుండా గాలికి వదిలేశారు. పల్లె ప్రకృతి వనంలో మద్యం సీసాలు, కంప చెట్లు దర్శనమిస్తున్నాయి. గ్రామ ప్రజలకు ప్రతిరోజు తాగునీరు అందిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది నీటి పన్నులు వసూలు చేస్తున్నారు. కానీ తాగునీటి శుభ్రత పట్ల ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని వాటర్ ట్యాంక్‌ని శుభ్రం చేయాల్సి ఉన్న నెలలు గడిచిన శుభ్రం చేయకుండా అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని నెలల క్రింద వాటర్ వల్ల గ్రామస్తులు చర్మ వ్యాధులకు గురయినట్లు సమాచారం. వాటర్ ట్యాంక్‌లో పేరుకుపోయిన ఒండ్రు మట్టి, పాచినీ తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించి పిచ్చిచెట్ల చెదారం పేరుకుపోయింది. వీధి రోడ్లు శుభ్రపరచకుండా శానిటేషన్ బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో ఇండ్ల మధ్యన పారిశుధ్యం లోపించి రోగాల బారిన పడుతున్నామని ప్రజలు తెలిపారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణ గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ సాయంతో వీధులలో చెత్త సేకరించి మామ అనిపించారు. కానీ ఇప్పుడు చెత్త సేకరించడం లేదు. దీంతో కాలనీలో చెత్త పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు, పాలకులు పల్లె ప్రగతి మీద దృష్టి సారించి పల్లెలలో సమస్యలపై పూర్తి విచారణ చేసి సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి



నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాం..

వాటర్ ట్యాంక్ వారానికి ఒకసారి శుభ్రం చేయవల్సి ఉంటుంది. పరిశీలించి నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుంటాం.

– మండల పంచాయతీ అధికారి, నారాయణ

స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి..

గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంకి లోపల చెత్త, మట్టి, నాచు పేరుకుపోయి. ఆ నీటిని తాగి రోగాలొస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకుని స్వచ్ఛమైన మంచినీటిని అందించాలి.

–గొడుగు వెంకటేష్, రాయిచేడు గ్రామస్తుడు

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-తెలకపల్లి

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం తమ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన నిరసన ధర్నా 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలు నిర్ణయించి ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా వేసవి సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌లు టీచర్లకు 10లక్షలు, హెల్పర్లకు 5లక్షల రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాగర్‌కర్నూల్ ప్రాజెక్ట్ కార్యదర్శి డి.చంద్రకళ, జహీరా బేగం, అక్బరీ, సుకన్య, అలివేల, సువర్ణ, మైబమ్మ, రాములమ్మలతోపాటు మండలంలోని అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బల్మూరు : గత 14 రోజుల నుంచి అంగన్వాడీలో సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని బల్మూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు సమ్మె శిబిరం వద్ద నిలబడి చేతులతో కళ్ళు మూసుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో లీలావతి, జయప్రద, భాగ్య, సునీత, పుష్పలత, ఇందిరమ్మ, పోచమ్మ, పార్వతమ్మ, సుగుణ, పద్మ, బాలమణి, కృష్ణమ్మ, మాణిక్య, అనిత, ఝాన్సీ, కృష్ణమ్మ, సృజన, పద్మ, శ్రీలత, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన సమ్మెకు తాము బీఎస్పీ తరఫున అచ్చంపేటఅసెంబ్లీ ఇంచార్జ్ కొయ్యల శ్రీనివాసులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏనుపోతుల అంజనేయులు, అచంపేట్ అసెంబ్లీ అధ్యక్షులు సురేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె యధావిధిగా కొనసాగుతుంది. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు ఆదివారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు జయమ్మ అలివేలు, శోభ, సుజాత, పద్మ, సుజానమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా జలాలపై వెల్లివిరిసిన కవిత్వం

- సశ్యశామలమవుతున్న బీడుపొలాలు
- పచ్చని పరుపులా వరిపొలాలు
- కృష్ణాజలాలు పారుతున్న ధాన్యపు సిరులు పంటపొలాలు





నవతెలంగాణ-కందనూలు

ఉమ్మడి పాలమూరు జిల్లా కవులు తమ కవిత్వాన్ని కొనియాడుతూ పంటపొలాలు సశ్యశామలమయ్యాయని, ఆకలి చావులు ఆత్మహత్యలు ఆగిపోయాయని, వలసలు నిల్చిపోయాయని రైతులు పంటల సంపదలతో తులతూగుతూ తమ జీవన ప్రమాణాలు పెరిగాయని కవులు తమ కవితలలో వినిపించారు. ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హల్‌లో తెలంగాణ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో తరలివస్తున్న కృష్ణాజలాలపై ఉమ్మడి పాలమూరు జిల్లా కవి సమ్మేళనం వనపట్ల సుబ్బయ్యి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వికాస సమితి రాష్ట్ర నాయకురాలు ఎ.జయంతి, కాళోజీ అవార్డు గ్రహిత కోట్ల వెంకటేశ్వరరెడ్డి, నమస్తే తెలంగాణ ఇన్చార్జి మధుకర్ వైద్యుల, ఏషియన్ న్యూస్ సంపాదకులు ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, విద్యావేత్త భాస్కర్‌రావు, సాహితీవేత్త వీరయ్య, డీ.రాములు హజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు, కవులు మాట్లాడుతూ కృష్ణాజలాల వల్ల కేఎల్ఐ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలతో బీడుభూములన్ని పంట పొలాలై పచ్చని పరుపుల అయ్యాయన్నారు. చెరువులు, కుంటలు, కాలువలు జలమయమై సాగు నీరు, తాగనీరు పుష్కలమై కటకట కరువు అంతమై ఈ ప్రాంత రైతులు వ్యవసాయ కూలీల, చేతివృత్తుల వారి జీవితాలు మారిపోయి ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారన్నారు. కృష్ణజలాల వల్ల ప్రజల స్వయం అభివృద్ధి వ్యవసాయ ఆధారిత పనులన్ని చేస్తున్నారని క్రమక్రమంగా అభివృద్ధి అవుతున్నారని అభిప్రాయపడ్డారు. కృష్ణాజలాల పంపిణీ వల్ల ఉమ్మడి జిల్లా పాలమూరంతా ప్రవహిస్తూ మొత్తంగా పారి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని ఎన్నోఏళ్ల పోరాటాల కృషివల్ల ఎన్నో ఉద్యమాలు, అమరణ నిరహార దీక్షలు, త్యాగాలవల్ల ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కృషివల్ల ఈనాటికీ సాధ్యమై పాలమూరు జలదృశ్యం ఆవిష్కృతమైతున్నదని కవులు తమకవిత్వారతో గానం చేశారు. డాక్టర్ భీంపల్లి శ్రీకాంతు, బోల యాదయ్య, బైరోజు శ్యాంసుందర్, దేవదానం, అంబటి భాను ప్రకాష్, బైరోజు రాజశేఖర్, తాటి కృష్ణ, కేపీ లక్ష్మీనరసింహ, కృష్ణయ్య లెక్చరర్ గన్నోజు శ్రీనివాస్, గడ్డంపల్లి భూపాల్ రెడ్డి, మందాపురం సుజాత, గూడేలి శీనయ్య, రఘురాములు గౌడ్ దాదాపు 140మంది కవులు కవితాగానం చేశారు. కార్యక్రమంలో కందికొండ మోహన్, వహీద్ ఖాన్, కల్వకోల్ మద్దిలేటి, వెంకట్ పవార్, నీరటి బాలీశ్వర్, ఎదిరేపల్లి కాశన్న, దేవర పాగ కృష్ణయ్య, రాజేష్ పాల్గొన్నారు.



స్మశాన వాటిక కాంపౌండ్ నిర్మాణానికి భూమిపూజ

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, దహన వాటికల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సహకారంతో సర్పంచ్ లావణ్య నాగరాజు దహన వాటిక కొరకు నాలుగు లక్షల రూపాయలు వారి డెవలప్‌మెంట్ ఫండ్స్ నుంచి ఎంపీపీ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుంచి మొదటి విడతగా ఐదు లక్షల రూపాయలు కాంపౌండ్ వాల్‌కు, రెండో విడత 5లక్షల రూపాయలు కాంపౌండ్ వాల్‌కు, ఐదు లక్షల రూపాయలు కమిటీ కొరకు పాలెం ఆర్యవైశ్య సంఘమునకు మంజూరు చేశారు. ఆదివారం సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు, ఎంపీపీ పుష్పాల శ్రీనివాస్ గౌడ్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంధం వెంకటేష్, ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు అర్జున్, శ్రీధర్, శ్రీనివాసులు, బాలరాజ్, కిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర కమిటీ
ఎక్స్‌క్యూటివ్ మెంబర్‌గా శ్రీనుయాదవ్



పదర : నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన ఎద్మ శ్రీను యాదవ్ ఎక్స్ క్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్ పట్టణం బోయిన్‌పల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సర్వ సభ్య సమావేశంలో నూతన కమిటీనీ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. శ్రీను యాదవ్ ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర కమిటీలో సభ్యునిగా అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి, సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అథ్లెటిక్స్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర కమిటీలో అవకాశం రావడం పట్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పదవ వార్డులో సీసీ రోడ్డు ప్రారంభం



బిజినేపల్లి : మండలంలోని గంగారం గ్రామంలో మర్రి జనార్దన్ రెడ్డి ఆశీస్సులతో రూ.40లక్షల వ్యయంతో ఎస్డిఎఫ్ నిధుల నుంచి మంజూరైన సీసీ రోడ్డు పనులను పదో వార్డు పార్టీ సీనియర్ నాయకులు వీరస్వామి భార్య లక్ష్మమ్మతో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టి మురుగునీరు నిల్వ ఉండకుండా ఈ పనులు ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా దోమల కాటుకు కాపాడుకోవచ్చని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుండ్లపల్లి శేఖర్ రెడ్డి, ఉపసర్పంచి అనితా రామస్వామి, సీనియర్ నాయకులు సందు ఆంజనేయులు, పిట్టల తిరుపతయ్య, నక్క పర్వతాలు, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గెల్వ లాంబ మాత దేవాలయం హుండి లెక్కింపు



వంగూరు : మండల కేంద్రంలో వెలిసిన శ్రీ గెల్వాలాంబ మాత దేవాలయం హుండీ లెక్కింపు ఈనెల 4 నుంచి మొదలుకొని 8వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు. ఈ నాలుగు రోజుల బ్రహ్మోత్సవా లను పురస్కరించుకొని వచ్చినా గల్లాను ఆదివారం లెక్కించగా ఒక లక్ష 75వేలు రాగా టికెట్ల వేలం ఒక లక్ష 30వేలు, కొబ్బరికాయల వేలం 40వేలు మొత్తం అమ్మవారి ఉండి లెక్కింపు మూడు లక్షల 50వేలు వచ్చినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షులు కుష్టయ్య, నరేందర్ గౌడ్, గణేష్ రావు, రాజ రంగారావ, హరినాథ్, బాలస్వామి గౌడ్, గెలవయ్య గౌడ్, ఎల్లా గౌడ్, అశోక్ గౌడ్, రాము, కర్నటి శ్రీను, శివ, పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కోడేరు : మండల కేంద్రానికి చెందిన మూడిండ్ల మశమ్మ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబం ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులలో ఉండడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి ఆదేశానుసారం గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, హై స్కూల్ చైర్మన్ శేఖర్ వారి కుటుంబానికి 3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య, శివుడు, శివరాం, చిన్న బాలపీరు, ఉన్నారు.

ఖేలో ఇండియా తెలంగాణ రాష్ట్రస్థాయి ఎంపికలు




కందనూలు : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఖేలో ఇండియా తెలంగాణ రాష్ట్రస్థాయి సౌత్ జోన్ జూనియర్, సబ్ జూనియర్స్ బాలికల ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపీలకు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నిజాంబాద్, వరంగల్, హైదరాబాద్, మెదక్, జిల్లాల నుండి దాదాపు 250మంది బాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపికలు మహబూబ్‌నగర్ ఖోఖో అసోసియేషన్ అనుబంధంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. ఈ ఏంపీకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సెక్రెటరీ జర్నల్ నాతి కృష్ణమూర్తి గౌడ్, ఆత్మీయ అతిథిగా రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్లా ఖాన్ పాల్గొన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలని జాతీయస్థాయిలో రాణించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడలతో పాటుగా క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. రోజు ఆటలు ఆడడం వల్ల మంచి ఆరోగ్యం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు.



ఘనంగా టీపీసీసీ సభ్యుడి జన్మదినం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు జన్మదినం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్, మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు పాపిరెడ్డి, కొల్లాపూర్ తాలుక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ యాదవ్, మైనార్టీ తాలూకా అధ్యక్షులు బలపీరు, జనరల్ సెక్రెటరీ ఎండీ.సయ్యద్, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ కురుమయ్య, ఎంపీటీసీ ఖాజా, మండల కో-ఆప్షన్ సభ్యులు రజాక్, పెద్దకొత్తపల్లి మండల సేవాదళ్ అధ్యక్షులు ఆరేపల్లి శీను, మైనారిటీ నాయకులు సయ్యద్, శంకర్ నాయక్, చిన్న కార్పాముల గ్రామ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కల్వకోల్ గ్రామ అధ్యక్షులు సంఘం వెంకటస్వామి, చెన్నపురావుపల్లీ గ్రామ అధ్యక్షులు పెద్దస్వామి, వెన్నచర్ల అధ్యక్షులు కుంటి పిల్ల రాములు, సాతపూర్ అధ్యక్షులు వంకేశ్వరం రాజు, జొన్నల బొగడ గ్రామ నాయకులు సయ్యద్, ఇక్బాల్, మారేడుమాన్ దీన్నే రాములు, మరికల్ నారాయణ, కొత్తపేట గుంటి నగేష్, సయ్యద్, బొక్కలయ్య, శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, బాబా, పుట్ట మహేష్, బెటరి మహేష్, శివ నాగపూర్ విష్ణు, నాగపూర్ రాములు, సాయిబాబు, ముష్టిపల్లి వార్డు సభ్యులు పరశురామ్ నాయుడు, ముష్టిపల్లి నాగరాజు, వెంకటయ్య, బసవయ్య, చిన్న రాములు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి



కందనూలు : విద్యాభివృద్ధికి కృషి చేస్తానని బీసీ పొలిటికల్ జేఏసీ, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి డి.అరవింద్ చారి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రభుత్వ బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ఉన్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం వసతి మెను ప్రకారం పెడుతున్నారని, యూనిఫామ్‌లు ఇస్తున్నారని, కానీ మరుగుదొడ్ల సౌకర్యం, స్నానాలు చేసే దగ్గర సౌకర్యంగా లేదని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా హెడ్‌కోటర్ కాబట్టి దూరప్రాంతాల నుంచి పక్క జిల్లాల నుంచి విద్యార్థులు మన నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకోవడానికి వస్తారు. కాబట్టి వారికి సొంత భవనాలు కట్టే విధంగా కృషి చేస్తానని, దీనికి నియోజకవర్గం ప్రజలు, బీసీ పొలిటికల్ జేఏసీ తరపున డి.అరవింద్ చారి నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడుతున్నాను. కాబట్టి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు విద్యార్థి నాయకునిగా పనిచేసిన రోజుల్లో పలుమార్లు సొంత భవనాలు అన్ని వసతులతో కూడినటువంటి బాలుర, బాలికల చిన్న వసతి గృహాలు, కళాశాల వసతి గృహాలు, గురుకులాలకు సొంత భవనాలు కావాలని పలుమార్లు వినతి పత్రాల ద్వారా కలెక్టర్, సంబంధిత మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పిల్లలకు ఓట్లు లేవనే నెపంతో ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజ్యాధికారం ఉంటే తనను చట్టసభల్లోకి పంపిస్తే నియోజకవర్గ విద్యా వ్యవస్థపై పెద్దపీట వేస్తానని, సౌకర్యవంతమైన సొంత పక్కాభవనాలు నిర్మిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాజు, మల్లేష్, శ్రీనివాస్, పవన్ బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో పాటు బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ నర్సింహ



అయిజ : ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ నర్సింహ , మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర నాథ్ ,టౌన్ ప్రెసిడెంట్ నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం అయిజ పుంపాలక సంఘం కార్యాలయంలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ నర్సింహ , మునిసిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర నాథ్ , టౌన్ ప్రెసిడెంట్ నరేష్ ఆదివారం గాంధీ చౌక్‌లో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ నెల 3 వ తేది నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ రోజు మధ్యాహ్నం భోజన సమయంలో శాంతి యుతంగా సమ్మె చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇకనైనా ఎమ్మెల్యే ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి తమ ఇబ్బందులను గుర్తించి మల్టీపర్పస్ విధానంలో చేస్తున్న తమ శ్రమదోపిడీని గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు సంకపురం రాముడు, మల్లికార్జున రెడ్డి , మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షుడు నాగరాజు ,సభ్యులు ఆడివన్న, ఆంజనేయులు, వీరేష్, రాకేష్, ఆనంద్, జయరాములు, సురేష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- తాలూకా కో ఆర్డినేటర్ , జెడ్పీ చైర్ పర్సన్ సమక్షంలో చేరిక
- కాంగ్రెస్‌లో చేరిన పూజారి తండా నాయకులు



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని పూజారి తండాకు చెందిన బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు 200 మంది కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేస్తామని,గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, నందిన్నె ఆంజనేయులు, యర్సన్ దొడ్డి గోవింద్, పూజరి తండా రాజు నాయక్, వీరేష్ నాయక్, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్, సిద్రాం నాయక్,యార్లేష్ నాయక్, శశిధర్ నాయక్, దేవా నాయక్, బద్రి నాయక్, హనుమంత్,చంద్రనాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్-1 పరీక్ష రద్దు?

- నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం
- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీంపాషా



గట్టు : నిరుద్యోగుల ఎడల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన దుర్మార్గపు ధోరణి మూలంగానే హైకోర్టు గ్రూపు -1 పరీక్షను రద్దు చేయడం కేసీఆర్ పాలనకు పరాకాష్ట అని, బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి ఉద్యోగాల భర్తీ విషయంలో మోసపూరితమైన వైఖరి, నిరుద్యోగుల పట్ల కపట ప్రేమ తేటతెల్లమైందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీంపాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని, నిజాయితీగా, చిత్తశుద్ధితో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం కూడా చేతకానీ ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది బీ. ఆర్ ఎస్ అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా ప్రభుత్వం ఒక పక్క అడ్డదిడ్డంగా, ఇష్టానుసారంగా నోటిఫికేషన్లు ఇవ్వడం, మరో పక్క ఎవరో ఒకరూ కోర్టుకెళ్లడం నోటిఫికేషన్పై కోర్టులు స్టే ఇవ్వడంతో నిరుద్యోగులు అన్యాయం అవుతున్నారని వాపోయారు. నేడు రాష్టంలో నిరుద్యోగులు అనేక అవాంతరాలు, అడ్డంకులు, కష్టాలు ఓర్చుకుని గ్రూ ప్-1 పరీక్ష రాసిన అభ్యర్థుల ఆవేదన, ఆక్రందన తప్పకుండా తగులు తుందని ప్రభుత్వం అర్థవంతంగా నిర్వహించని బయోమెట్రిక్ అభ్యర్థులది తీసుకోలేదనే కారణంగా హైకోర్టు గ్రూప్ -1 పరీక్షా రద్దు చేయడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, టీ ఎస్ పీ ఎస్ సి అసమర్థతే, పేపర్ లీకేజీతో ఇటీవలే రద్దయిన పరీక్షను పూర్తి స్థాయిలో నిర్వహించక పోవడంతో, ఇప్పుడు మళ్లీ కోర్టు రద్దు చేయడం మూలాన నిరుద్యోగులు తీవ్రమైన మానసికమైన మనోవేదనకు గురవుతున్నారన్నారు. పేపర్ లీకేజీ పై కనీస బాధ్యత లేకుండా, రివ్యూ కూడా చేయటం చేతకాని దుస్థితి. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులు అడుగడుగునా దగా, మోసం, నిర్లక్ష్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే టీఎస్ పీఎస్ సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని తొలగించి బోర్డును ప్రక్షాళన చేయాలని, కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి నిరసనగా ప్రభుత్వ డొల్లతనం బట్టబయలు చేస్తూ.. నిరుద్యోగుల గోడు ఆవేశ, ఆక్రందనలు వినిపించేలా పెద్ద ఎత్తున విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమించాలని కోరారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు



ఊట్కూర్ : మండల కేంద్రంలోని హనుమాన్‌మందిర్ , గాంధీనగర్ , ఈశ్వర్ మందిర్, శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో గణేష్ మండపంలో కొలువుదీరిన వినాయకులకు కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి , మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి, పారేవుల విష్ణులతో పాటు తదితరులు వినాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఆనందంగా ఉండాలని వినాయకున్ని వేడుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విగ్నేశ్వర్‌రెడ్డి , మోహన్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో ..తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు : ఎస్పీ

నారాయణపేటటౌన్ : వినాయక చవితి, మిలాద్-ఉన్-నబీ పండుగల సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ,ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు తగదని ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఊట్కూర్ : సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్ఐ గొకరి అన్నారు . ఆదివారం ఉట్కూరు పోలీస్ స్టేషన్‌లో గణేష్ నిమజ్జనం సమయంలో , మిలాద్-ఉన్-నబీ పండుగల సందర్భంగా ఎవరైన వ్యక్తులు, సంస్థలు ఎవరిపైనగాని తప్పుడు ఆరోపణలకు చేసిన, ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టిన, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదుక చేసుకోని తప్పుడు పోస్టులు చేస్తే వారిపై గ్రూప్ అడ్మిన్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు చేసేందుకు గాను వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్ టాప్లు, హార్డ్ డిస్కు, సెల్ఫోన్లు ట్యాబ్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించబడుతాయని పేర్కొన్నారు .

త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలో నుతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులనుఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో గద్వా ల నియోజకవర్గంలో ఏ రంగంలో కూడా ఎలాంటి అభి వృద్ధికి నోచు కోలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సహాయ సహకా రాలతో గద్వాల నియోజకవర్గంతో పాటు గద్వాల పట్ట ణంలో ప్రభుత్వ పరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలు, అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసు కోవడం జరుగు తుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా పండించిన పంటలు, కూరగాయలు, పూలు, పండ్లు, నిత్యావసర వస్తువులన్ని ఈ ఇంటిగ్రేట్ మార్కెట్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా పట్టణంలోని వివిధ గ్రామాల ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఈ మార్కెట్ ఉప యోగంగా ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మా ణం పను లను త్వరగా పూర్తి చేసి అన్ని రకాల కూర గాయలు, పూలు, పండ్లు వెజ్, నాన్ వెజ్ మరిన్ని నిత్యా వసరాల వసతులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలా అందుబాటులో ఉండేలా త్వరగా పూర్తి చేయా లని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రా ములు, కురుమన్న, గంట రమేష్, మన్యం, పూడూరు చిన్నయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు వరం.. ‘సీఎం సహాయ నిధి’

- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

అయిజ : మున్సిపాలిటీ కేంద్రంలోని 20 వ వార్డ్ కు చెందిన కే .వంశీ కి సీఎం సహాయ నీది ద్వారా మంజూరైన రూ. 2 లక్షల రూపాయల చెక్కు, అదే వార్డ్ కు చెందిన కే .లక్ష్మికి రూ. లక్ష రూపాయల చెక్కు, 7 వ వార్డ్ కు చెందిన .మనోజ్ కుమార్ కి రూ. 2 లక్షల చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్. వీ.ఎం.అబ్రహం నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం అని అన్నారు. నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని పేర్కొన్నారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని తెలిపారు. ప్రమాద వశాత్తు గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్



ఊట్కూర్ : మక్తల్ మండలంలోని ఆయా గ్రామాలలో అంగన్వాడీ సెంటర్లలో సేవలు అందిస్తున్న లబ్ధిదారులతో ఆదివారం 14వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి అంగన్వాడీ టీచర్స్, లబ్ధిదారులు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయ మైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె న్యాయమైందేనని, వారి సమస్యలు పరిష్క రించాల్సింది పోయి.. మరింత ప్రభుత్వం జటిలం చేస్తూ కాలయాపన చేస్తున్న దని, అంగన్వాడీలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం పెరు గుతున్న ధరలకనుగుణంగా రూ.26 వేలు అందించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ తర్వాత వేతనంలో సగాన్ని పెన్షన్ రూపంలో అందివ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె చేస్తుండగా వారి సమస్య లను పరిష్క రించా లన్నారు . అంగన్వాడీలు మరణిస్తే అంత్యక్రియలకు రూ.20వేలు, ఆయా లకు పదివేలు ఇస్తామని చెప్పడం అన్యాయమని, వివిధ గ్రామాలలో లబ్ధిదా రులు అంగన్వాడీ టీచర్స్ పేర్కొన్నారు .అంగన్వాడీల ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని, వివి ధ గ్రామా లలో అంగన్వాడీ టీచర్లతో లబ్ధిదారులంతా నిరసన తెలిపారు. కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు పాల్గొన్నారు.



బిజ్వార్‌లో..

రాష్ట్రవ్యాప్తంగా 14వ రోజు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేపట్టిన సమ్మెకు మద్దతుగా మండలంలోని బిజ్వార్‌గ్రామంలో ఆదివారం నిరసనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రమ్మ , వార్డు మెంబర్ గోవర్ధన్ రెడ్డి , గ్రామ పెద్దలు సలీం , ఆంజనేయులు గౌడ్, మహేష్ గౌడ్ , గోవిందు, అశోక్ , సిద్దు, పత్తి ఆంజనేయులు , వెంకటప్ప , అంగన్వాడీ టీచర్స్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెక్క ఆడితే గానీ.. డొక్కాడదు..!

- ఆధునిక యంత్రాలతో పనిముట్లు
- ఆరోగ్య సమస్యలతో యంత్రాల ఆశ్రయం
- వ్యవసాయ పనిముట్లు తయారు చేసే యంత్రం

నవతెలంగాణ- కందనూలు

వ్యవసాయ పనిముట్లను తయారు చేసేందుకు వాటిని పదును పెట్టేందుకు ప్రత్యేకంగా కార్మికులు పనిచేస్తూ ఉంటారు. వీరిని బైట్ కమ్మరులు గా పిలుస్తారు. గొడ్డలి, గుణపాలు, కొడవళ్లు, కత్తులు తదితర పదునైన ఆయుధాలను తయారు చేసేందుకు వీరు కృషి చేస్తూ ఉంటారు. వీరి జీవన విధానం తరతరాలుగా ఇదేవిధంగా కొనసాగుతూ వస్తుంది. భార్యాభర్తలిద్దరూ ఈ వృత్తిలో నిమగ్నమై ఉంటారు. భర్త కొలిమిలో మండినటువంటి ఇనుప వస్తువులను ఒక ఇనుప పీఠంపై పెట్టి ఉంచగా భార్య బరువైన సుత్తితో వీటిపై కొడుతూ వాటిని పదులు చేసేందుకు సహకరిస్తూ ఉంటుంది. ఈ విధానం తరతరాలుగా వీరికి కుటుంబ పోషణకు సహాయపడుతూ వస్తుంది. ఇదే వృత్తిగా వారు జీవిస్తున్నారు. అయితే యంత్రాన్ని వినియోగించి ఈ వృత్తిలో మరింత వేగాన్ని సాధించేందుకు తక్కువ సమయంలో ఎక్కువ పనిని చేసేందుకు మహిళలకు శ్రమ తగ్గించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నారు. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని బైట్ కమ్మరి కార్మికుడు రమేష్ యంత్రాన్ని తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో రెండు లక్షల విలువచేసే ఈ యంత్రంను కొనుగోలు చేశారు. ఇది పూర్తిగా విద్యుత్ పై ఆధారపడి ఉంటుంది. ఆయుధాలను పదును చేసేందుకు పనిముట్లను సిద్ధం చేసేందుకు వేడి చేసిన ఇనుప రాడ్లను బలంగా కొట్టవలసి ఉంటుంది. మనుషుల చేత కొట్టడం వలన పని ఆలస్యం కావడం, దీనికి తోడు మనుషులు అనారోగ్యపాలు కావడం, వెన్ను నొప్పి, చెయ్యి నొప్పి ఇతర రకాల కండరాల నొప్పులు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలు రావడంతో ఈ యంత్రాన్ని వినియోగిస్తున్నారు. వేడి చేసిన ఇనుప వస్తువును ఈ యంత్రంలో ఉంచినట్లయితే వాటిలో ఉండే భారీ ఇనుము వస్తువుతో ఒకఆకారం వచ్చేలా బాధడం జరుగుతుంది.



శ్రమ తగ్గించేందుకు యంత్రం..

మహిళలకు శ్రమ తగ్గించేందుకు ప్రత్యేక యంత్రం దీనివలన చాలావరకు సమయం ఆదావు తుందని శ్రమ తక్కువవుతుందని వినియోగదారులు పేర్కొంటున్నారు. తమకు ఆర్థికంగా సహాయం అందిస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఇలాంటి జీవనోపాధి ఉన్న వారిని అత్యాధునిక యంత్రాలు వినియోగించేలా ప్రోత్సహించాలని కోరుతున్నారు.



– గీత బైట్ కమ్మరులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం : ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : మండలంలోని తిర్నపంల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి బకమ్మ మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.10,000లను అదేవిధంగా ముష్టిపల్లి లక్ష్మమ్మ మృతి చెందింది. ఆ కుటుంబానికి రూ.10,000 వేల ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆరేపల్లి బయన్న పొలం దగ్గర ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై అతని కుడి చెయ్యి తీసివేయ్యడం జరిగిందని, ఇట్టి విషయాన్ని గ్రామ పెద్దలు ఎంపీపీ తెలియజేయంగా వారి ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యులను ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.10000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంబడి మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, సింగిల్ విండో డైరెక్టర్ బాలు నాయక్, గన్నోజుల శ్రీకృష్ణమాచారితిరుపతయ్య, ఏ భాస్కర్ , భయ్యన్న , నిరంజన్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణు, ఎంపీటీసీ తమటం వెంకటస్వామి గౌడ్ , గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





పెద్దజట్రంలో వైద్యశిబిరం

ఊట్కూర్ : మండలంలోని పెద్దజట్రం గ్రామంలో భవన నిర్మాణ సంఘం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో లేబర్ కార్యాలయం వారు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కథలప్ప, వైద్య సిబ్బంది , ఐఎఫ్టీయూ నాయకులు ఎల్కోటి చెన్నప్ప, లింగప్ప , మల్లేష్ , నరసింహ , నాగప్ప , శంకరప్పలతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జెండాను ఎగురవేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



క్రిష్ణా : ప్రతి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ జెండాను ఎగుర వేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని తులసి గ్రామంలో బీఎస్పీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో అతిత్వరలో జరిగే శాసనసభ ఎన్నికలో బీఎస్పీని అధికా రంలోకి తేవాలనే లక్ష్యంతో ప్రతి బహుజన బిడ్డ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నేరటి మల్లికార్జున, కార్యదర్శి కృష్ణ, జిల్లా కోశాధికారి కర్ల బస్వరజ్, జిల్లా మైనారిటీ కన్వీనర్ హమీర్ , వెంకటేష్, కిరణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నారాయణపేటటౌన్ : గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. నారాయణపేట పట్టణం బాహర్‌పేట విధికి చెందిన రాట్నం నర్సప్ప తిరుమల తిరుపతి దేవస్థానం తీర్థయాత్రల కోసం వెళ్లి ఆదివారం క్యూలైన్లో నిల్చున్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాట్నం నర్సప్ప ఆబ్కారీ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాల నుంచి కాంటాక్ట్ ఉద్యోగిగా, కంప్యూ టర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తుండేవారు. ఆయన మరణంతో ఆబ్కారీ కార్యాలయ సిబ్బంది, బాహర్‌పేట వీధి ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు.

షార్ట్ సర్క్యూట్‌తో మహిళ మృతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటి పరిసరాలలో ఉన్న మెట్లకు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామానికి చెందిన పెద్దింటి ఆటో సవారమ్మ(46) తెల్లవారుజామున మెట్లకు షార్ట్ సర్క్యూట్ కావడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పలుమార్లు గ్రామానికి షార్ట్ సర్క్యూట్ సమస్య వేధిస్తుందని తెలిపిన సర్పంచ్, విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహించి చాగాపురం సబ్ స్టేషన్ ను మృతదేహంతో ముట్టడించారు. సంబంధిత ఏఈ వచ్చి సమాధానం ఇవ్వాలని కోరిన అధికారులు ఎవరు రాకపోవడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో చేరు కొని మృతదేహంతో ధర్నా చేపట్టారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని మృతురాలి భర్త ఆటో తిమ్మన్న బోరున విలపించారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పంది ంచి న్యాయం చేయాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

క్రిష్ణా : ఆగిన వాహనాన్ని ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కృష్ణ మండలం చెక్పోస్ట్ వద్ద జరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు గ్రామం నుంచి రాష్ట్ర సరిహద్దున ఉన్న కర్ణాటక రాష్ట్ర శక్తినగర్‌కు బైక్ పై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి అక్కడే ఆగి ఉన్న డీసీఎం వాహనానికి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు అక్కడున్న స్థానికులు తెలిపారు, స్థానికులు తెలిపిన సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

